నవభూమి
జిల్లా అనుబంధం
23 ఫిబ్రవరి,2025 ఆదివారం | పేజీలు:10
www.epaper.navabhoomi.in


## దళిత,ముస్లింలను రాజకీయాలలో ఎదగడానికి

# అవకాశం ఇవ్వని పార్టీ బిజెపి

- బిజెపి పార్టీని వీడి ఆర్ పి ఐ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది
- ఆర్‌పిఐ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు
- ఆర్‌పిఐ పార్టీలో చేరిన బిజెపి నేత దాసరి కమలాకర్




**నెల్లూరు,ఫిబ్రవరి 22,(నవభూమి)::**భారతీయ జనతా పార్టీని వీడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో దాసరి కమలాకర్,ఆయన అనుచరులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో చేరిన వారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు పేర్కొన్నారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మీడియా విభాగంలో పని చేస్తున్న దాసరి కమలాకర్, ఆయన అనుచరులని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు పార్టీ కండువా వేసి పార్టీలోని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో దళిత,ముస్లిం,బహుజనులను రాజకీయంగా గుర్తించడం లేదని.. కనీసం రాజకీయాల్లో ఎదగడానికి అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు.దళితులను,ముస్లింలను శత్రువుగా చూసే పార్టీ బిజెపి పార్టీ అని విమర్శించారు.అన్ని కులాలకు సమానంగా రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఇచ్చే ఏకైక పార్టీ ఆర్ పి ఐ పార్టీ అన్నారు.అనంతరం దాసరి కమలాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో దళితులను కనీసం గౌరవించడం లేదని,కనీసం రాజకీయంగా ఎదగడానికి అవకాశం లేదని.. ఇవన్నీ తాను గమనించి.. ఆర్ పి ఐ పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకొని.. ఆర్ పి ఐ పార్టీలో చేరడం జరిగిందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేసి.. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆర్.పి.ఐ పార్టీలో ఆహ్వానించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి ప్రభాకర్,పుట్టపు రంగారావు,ముసలి జయరాజు, సీనియర్ సిటిజన్ కన్వీనర్ నిమ్మల సుబ్బయ్య,ఆర్ పి ఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత కనుల పండుగగా మాంటిస్సోరి

# స్కూల్ ,కాలేజీ ఫేర్వెల్ ప్రోగ్రాం




## పి-4 మోడల్ సర్వే

# పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- క్షేత్రస్థాయిలో నగరంలోని 41వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న వెంకటేశ్వర నగర్‌లో పి-4 మోడల్ సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, ఫిబ్రవరి 22 : నవభూమి** పి-4 మోడల్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని 41వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న వెంకటేశ్వర నగర్ లో పి-4 మోడల్ సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా సర్వేలో ఏదైనా సందేహం ఉందా, ఎందుకోసం ఈ సర్వే చేశారు అనేది అర్థమైందా, ఈ సర్వే ఎందుకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు, తదితర పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని, పి-4 మోడల్ సర్వే గురించి ఇతరులకు కూడా తెలియజేయాలని, వారికి కూడా ఇది ఉపయోగపడుతుందని సూచించారు. గడువులోపు సర్వేని పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ సర్వే వేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి సచివాలయ సిబ్బంది చేయాల్సిన పారామీటర్లను సరైన పద్ధతిలో చేస్తూ పురోగతిలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, వార్డు అడ్మిన్ సెక్రటరీ సరోజ, వార్డు రెవెన్యూ సెక్రెటరీ రోజ, తదితరులు పాల్గొన్నారు.



# లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం చేసిన మంత్రులు







**ఆత్మకూరు నవభూమి ఫిబ్రవరి 22** నెల్లూరు జిల్లా సంగంలో పండగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు ఆనం, నాదెండ్ల మనోహర్, ఎంపీ వేమిరెడ్డి లు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవాలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ , రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.మంత్రులు, ఎంపీ, ప్రజాప్రతినిధులకు మంగళకర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భారీ గజమాలతో ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు ఘనస్వాగత%శ్% పలికారు.

# రైతు బడి అగ్రీ షోకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**అనంతపురం .ఫిబ్రవరి 22 నవభూమి** రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు జాకీ స్థలంలో ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రి షో వ్యవసాయ ప్రదర్శనకు రాష్ట్రమంత్రి సబితా , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , టీడీపీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్, పెనుకొండ నియోజక వర్గ టిడిపి నేత కురుబ కృష్ణమూర్తి కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు. అంతకు ముందు రైతు బడి వ్యవసాయ ప్రదర్శన కేంద్రాన్ని మంత్రి సవితా, ఎమ్మెల్యేలు పరిటాల సునీత,కాల్వ శ్రీనివాసులు ,పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యవసాయ ప్రదర్శనలో వ్యవసాయ పరికరాలు,డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ పెస్టిసైడ్స్ తదితర యూనిట్లు తిలకించి వాటి ఉపయోగాలు కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.



### అత్యంత కనుల పండుగగా మాంటిస్సోరి

# స్కూల్ ,కాలేజీ ఫేర్వెల్ ప్రోగ్రాం

- ప్రోగ్రాంలో పాల్గొన్న ఎంపీ మహేష్ యాదవ్,ఎమ్మెల్యే ధర్మరాజు టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు
- ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎంపీలను ఘనంగా సత్కరించిన
- మాంటిస్సోరి స్కూల్ కాలేజీ సంస్థల అధినేత కే ప్రేమ్ కుమార్








**దెందులూరు (భీమడోలు) ఫిబ్రవరి 22** భీమడోలతో పాటు పరిసర ప్రాంతాల్లో గత ఎన్నో సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తూ స్కూలు కాలేజీలు విజయవంతంగా నడుపుతున్న మాంటిస్సోరి మరియు మాధురి. రత్న తదితర విద్యాసంస్థలను సమర్ధవంతంగా నడుపుతూ మంచి విద్యార్థులు గా తయారు చేస్తున్న మాంటిస్సోరి సంస్థల అధినేత కే ప్రేమ్ కుమార్ ను అభినందిస్తున్నామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు . ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు అన్నారు.భీమడోలు మండలం భీమడోలు గ్రామం లో మాంటిస్సోరీ స్కూల్ మరియు కాలేజీ నందు జరిగిన ఫేర్వెల్ కార్యక్రమానికి ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ యాదవ్. ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు మాజీ శాసనసభ్యులు ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు స్కూల్ అండ్ కాలేజీలో నిర్వ హించిన ఫేర్వెల్ ప్రోగ్రాంను వీక్షిం చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలను మాంటిస్సోరి స్కూల్ కాలేజీ సంస్థల అధినేత (కరసడెంట్ ) ప్రేమ్ కుమార్ తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మాంటిస్సోరి సంస్థల అధినేత కె. ప్రేమ్ కుమార్ మరియు హెచ్ఎం ఉపాధ్యాయులు. టీచర్లు కలిసి స్కూల్ లో ఫేర్వెల్ ప్రోగ్రాం కి ముఖ్య అతిథులుగా వ

### దెందులూరులో 4వ రోజు

# అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం

- అంగన్వాడి టీచర్లు కేంద్రాల్లో ఏ విధంగా శ్రీమంతాలు. అన్నప్రసనలు .పండుగ వేడుకలు
- నిర్వహించాలని జరిపే అవగాహన కార్యక్రమం
- శిక్షణ ట్రైనర్లు హెచ్ఎం మల్లికార్జునరావు ఉపాధ్యాయులు పాండురంగారావు..
- జైపాల్. అంగన్వాడి సూపర్వైజర్లు చిట్టెమ్మ. శ్రీదేవి. పద్మభూషణం

**దెందులూరు ఫిబ్రవరి 22** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడి కేంద్రాలలో శ్రీమంతాలు అన్నప్రాసన పండుగ వేడుకలు ఏ విధంగా నిర్వహించాలనే దానిపై అంగన్వాడీ టీచర్లకు అంగన్వాడీ దెందులూరు సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ శ్రీదేవి పద్మభూషణలు వివరించారు. దెందులూరు మండలంలోని దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నాలుగవ రోజు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించారు. అంగనవాడి టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో కి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు చిన్నారి పిల్లలను ఆకర్షించే విధంగా బోధన చేస్తూ హాజరు శాతాన్ని అంగన్వాడి కేంద్రాల్లో పెంచే విధంగా అంగన్వాడి టీచర్లు తప్పకుండా కృషి చేయాలని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ. శ్రీదేవి పద్మభూషణం అన్నారు. శనివారం గత నాలుగవ రోజులుగా దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఏ సి డి పి ఓ సునీల్ రాజశేఖర్ ల పరివేక్షణలో శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు హెచ్ఎం మల్లికార్జున రావు. పాండురంగారావు జయపాల్ లు దెందులూరు శ్రీ గారపాటి అమరావతి దేవి ఉన్నత పాఠశాలలోని శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దెందులూరు అంగనవాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. సోమవరపుపాడు సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం. కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవిలు శిక్షణ కార్యక్రమంలో సిఆర్పిలు పీఆర్పీల ద్వారా అంగన్వాడీ టీచర్లకు కేంద్రాలను ఏ విధంగా నిర్వహించాలి అంగన్వాడీ కొచ్చే చిన్నారులు పిల్లలను ఏ విధంగా ఆకర్షించే విధంగా బోధన చేయాలనే దానిపై శిక్షణ తరగతులు నిర్వహించి సూచనలు సలహాలు అందించారు. కేంద్రాలను అందంగా ఆకర్షణీయంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తో నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకులు రంగమ్మ. కే రావమ్మ.బిందు పాటు పలువు టీచర్లు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులతో కలిసి సెక్టార్ సూపర్వైజర్లు చిట్టెమ్మ శ్రీదేవి పద్మభూషణం



# విద్యావంతులందరూ తమ తొలి ప్రాధాన్యత ఓటును పారాబత్తుల రాజశేఖర్ వేసి గెలిపించాలి

## అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం కూటమితోనే సాధ్యం

## కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి వెల్లడి



**దెందులూరు ఫిబ్రవరి 22** విద్యావంతులందరూ తమ ప్రాధాన్యత తొలిఓటును టిడిపి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు వేసి గెలిపించాలని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొల్లేరు ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడ చింతపాడు గ్రామ ముద్దుబిడ్డ. కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి అన్నారు. ఆమె పైడి చింతపాడు లోని కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి కార్యాలయంలో శనివారం ముంగర ఉమాదేవి మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమంతో పాటు కొల్లేరు ప్రజల సంక్షేమానికి తప్పకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. దెందులూరు నియోజకవర్గం లో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ ల సహకారంతో కొల్లేరు గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్మన్ ముంగర ఉమాదేవి అన్నారు. విద్యావంతులు తప్పనిసరిగా టిడిపి కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు తమ తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని విద్యావంతులను ముంగర ఉమాదేవి కోరారు

# ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

**మార్టూరు, ఫిబ్రవరి 22 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వృద్ధులకు ఉచిత కళ్ళజోళ్ళ, మందులను పంపిణీ చేశారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రి గ్రూప్స్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపులో 150 మందికి శస్త్ర చికిత్సలు చేశారు. నెలరోజుల తర్వాత వారికి క్యాంపు కార్యాలయంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ళజోళ్ళు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతన్ ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.







## ఘనంగా భారత తొలి విద్యాశాఖ మంత్రి

# అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి

**బాపట్ల, ఫిబ్రవరి 22 (నవభూమి)** భారతదేశంలోని ముస్లింలందరూ పాకిస్తాన్ కు వెళ్లిపోయినా నేను భారతదేశంలోనే ఉండిపోతాను. భారతీయునిగా ఉండటం నాకు ఎంతో గర్వకారణం" అని ప్రకటించు కున్న అబ్దుల్ కలాం ఆజాద్ నిజమైన జాతీయతావాది మరియు లౌకికవాది అని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలియజేశారు. బాపట్ల జమేదారు పేటలోనీ సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి సభకు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. భారత దేశ విభజనను వ్యతిరేకించిన గొప్ప దేశభక్తుడు ఆజాద్ అని కొనియాడారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఆజాద్ అల్ హిలాల్, అల్బలాగ్,పైగామ్ వంటి పత్రికలను స్థాపించారన్నారు .ఇండియా విన్స్ ఫ్రీడమ్, తర్జుమానుల్ ఖురాన్ ,గుబార్-ఎ-ఖాతిర్ వంటి గ్రంథాలు రచించారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ ఆజాద్ 35 సంవత్సరాల పిన్న వయసులోనే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడటం వారి అద్భుత ప్రజ్ఞా పాటవాలకు నిదర్శనమని కొనియాడారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఆజాద్ ఇంగ్లీష్ అరబ్బీ ఫారసీ బెంగాలీ తదితర భాషలలో నిష్ణాతులన్నారు .వారు గొప్పగణిత శాస్త్రవేత్త మరియు తత్వవేత్త అని కూడా తెలియజేశారు .సాహితీ భారతి సభ్యులు డి శామ్యూల్ మాట్లాడుతూ ఆజాద్ జన్మదినం అయిన నవంబర్ 11వ తేది" జాతీయ విద్యా



దినోత్సవం" గా ప్రకటించబడినదని తెలియ జేశారు . ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## గర్భస్థ పిండ లింగనిర్ధాన్ని

# నిషేధ చట్టం మీద సమీక్ష

**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి అధ్యక్షతన సమావేశ మందిరంలో జరిగింది .ఈ కార్యక్రమంలో డా. ఈ. బి .దేవి మాట్లాడుతూ..ముఖ్యంగా జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమాలు అయినటువంటి సినిమా థియేటర్ , ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమ ప్రసారాల్లో ఆయా కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని మరియు ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యుల సమక్షంలో వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వారి సమక్షంలో ప్రజలందరికీ మండల కేంద్రం



హాజరైన డిఎంహెచ్వో ఈ బి దేవి

పరిధిలో మరియు క్షేత్రస్థాయి నందు సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టి ఆయా వివరాలను జిల్లా కార్యాలయానికి సకాలంలో పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కమిటీ సభ్యులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై తమ తమ విలువైన అభిప్రాయాలను సమావేశం నందు చర్చించి తగు సూచనలు అందించారు .ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ ని సార్ బేగం, డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ దీప్తి, డెమో త్యాగరాజు, గురుస్వామి, ఆర్డిటి అధికారి డాక్టర్ హరిణి, వేణు, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.

# మార్చి 19వరకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

**మాడుగుల ఫిబ్రవరి 22 నవభూమి** : నియోజకవర్గం లోని చీడికాడ , మాడుగుల మండలాల్లో బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం మాడుగుల ఏరియా పశు వైద్యశాల పరిధి లో నిర్వహిస్తున్నట్లు మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్.చిట్టి నాయుడు శనివారం అన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా కండివరం లో జరిగే బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడికాడ మండలం లోని రైతులందరూ ఈ బ్రూసెల్లా టీకా కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి

### నివాళులు అర్పించిన ముస్లిం ప్రజాసంఘాలు



**ఒంగోలు, ఫిబ్రవరి 22 (నవభూమి)** భారత దేశ తొలి విద్యా శాఖామంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 67 వ వర్దంతి సందర్భంగా ఈరోజు ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఒంగోలు పాత కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది షేక్ కరిముల్లా మాట్లాడుతూ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన గాంధేయవాది ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యా వ్యవస్థ లో గొప్ప మార్పులు చేసారని అలాంటి మేధావి త్యాగానికి సముచిత గౌరవాన్ని కల్పించాల్సి భాద్యత ఉన్నా కూడా ప్రభుత్వాలు పట్టకుండా ఉన్నాయని , ఆ మహనీయుడి వర్దంతి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాల్సి ఉన్నాకూడా విస్మరించడం సరికాదని తప్పనిసరిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ త్యాగాలు భవిష్యత్త్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని ముస్లిం సంఘాలు వారి ఆసయ సాధనకోసం కట్టుబడి ఉంటాయని తెలిపారు, ముస్లిం ప్రజాసంఘాల నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి వర్దంతి కార్యక్రమాలు ప్రభుత్వం తప్పనిసరిగా నిర్వహించాలని విద్యాలయంలలో తొలి విద్యాశాఖ మంత్రి జయంతి, వర్దంతి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రేపటి తరానికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి స్ఫూర్తి ని నింపాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ముస్లిం ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, షేక్ మహమ్మద్ రఫీ, సయ్యద్ హుస్సేన్, పఠాన్ మసూద్ ఖాన్, షేక్ రహమాన్, కార్మిక సంఘం నాయకులు తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పేదవేగి హైస్కూల్ అంగన్వాడీ లకు శిక్షణ

**దెందులూరు.ఫ్రిబవరి 22(పేదవేగి)** అంగన్వాడీ కార్యకర్తలు ఉపయోగించే భాష పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఉండాలని సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన పెదవేగి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ విడత జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల భాష సరళంగా, మృదువుగా ఉన్నట్లయితే పిల్లలకు తేలికగా అర్థమయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అలాగే శిక్షణ అనంతరం అంగన్వాడి వర్కర్లను అంగన్వాడీ టీచర్లుగా రూపాంతరం చెందుతారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు రూపొందించిన చిత్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ (ఎకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) ఆర్ రామారావు, పీఏపీ సూరిబాబు, డి ఆర్ పిలు లక్ష్మీనారాయణ, పార్వతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



### లైనింగ్ పనులు ఆపకపోతే

# రైతుల పరిస్థితి అధోగతే

- ◆ రాజకీయాలకు సంబంధం లేదు...గ్రామాల్లో రైతులందరూ కలిసికట్టుగా రండి
- ◆ పది రోజుల పాటు కాలువ కింద ఉన్న గ్రామాల్లోని రైతులతో మాట్లాడతాం
- ◆ నేడు మౌనం పాటిస్తే వచ్చే తరాలకు అన్యాయం చేసిన వారవుతాం
- ◆ వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** హంద్రీ నీవా రెండవ దశ లైనింగ్ పనులు మొదలుపెట్టారని రైతులందరూ కలిసి లైనింగ్ పనులు అడ్డుకోకపోతే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని, వివిధ పార్టీల నాయకులు లైనింగ్ పనులు చేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని కూటమి ప్రభుత్వ కాంట్రాక్టుల కమిషన్ల కోసం రైతులను ముంచే పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని రైతులందరూ కలసి ఈ లైనింగ్ పనులను అడ్డుకుందామని ఆందోళనలు చేయడానికి సిద్ధం కావాలని వైసీపీ నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రైతులకు ప్రజలకు పిలుపునిచ్చారు. శని వారం రాప్తాడు నియోజకవర్గంలో ఆత్మకూరు మండలంలోని సింగంపల్లి, కొత్తపల్లి, పంపనూరు, తలపూరు రైతులతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడడం జరిగింది. లైనింగ్ పనులు చేస్తే రైతులకు నష్టం జరుగుతుందని వివరించారు. లైనింగ్ పనులు అంటేకాలువలో అరడుగు మందంతో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేస్తే ఒక చుక్కయినా నీరు భూమిలోకి ఇంకుతుందా?. లైనింగ్ పనులే జరిగితే హంద్రినీ వా కాలువ కింద ఉన్న భూముల రైతులందరూ రాబోయే రోజుల్లో పెనుప్రమాదాన్ని ఎదుర్కొనబోతున్నాం అని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రైతులకు తెలియజేశారు . శ్రీశైలం డ్యాంలో 80 టిఎంసిల నీళ్లున్నాయి. దాదాపు ఐదు నెలల పాటు హంద్రీ నీవా కాలువ ద్వారా ఆ నీళ్లు జిల్లాకు వస్తాయి. ఆ నీటిని పంటలకుఉపయోగించుకోకుండా ఇప్పుడే ఆపేసి పంటలు ఎండబెట్టి కాలువ కాంక్రిట్ లైనింగ్ పనులు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. శ్రీశైలం డ్యాంలో నీళ్లు అయిపోయే దాకా కాలువ ద్వారా నీళ్లు విడవాలి. పేరూరు డ్యాంకు నీళు తీసుకురావాలి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మినహా తక్కిన అన్ని రాజకీయ పార్టీలనాయకులు లైనింగ్ పనులను వ్యతిరేకిస్తున్నారు. జీడిపల్లి వరకు జరిగిన హంద్రినీ వా మొదటిదశ కాలువను వెడల్పు చేస్తున్నారు. అక్కడ దాకా కాలువను వెడల్పు చేసి జీడిపల్లి నుంచి లైనింగ్ చేయడమేంటనేది ప్రశ్న.కాంక్రీట్ లైనింగ్ అంటే ఏమిటో తెలుసా?... కాంక్రీట్ ప్లాస్టింగ్ చేయడమే లైనింగ్ అంటే. అరడుగు మందంతో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేస్తే ఒక చుక్కయినా నీరు భూమిలోకి ఇంకుతుందా? అవకాశమే ఉండదు. భూమిలోకి నీళ్లుదిగకపోతే కాలువకు ఇరువైపులా ఉన్న బోర్లన్నీ ఎండిపోతాయి. ప్రభుత్వమేమో కాంక్రీట్ చేసిన తర్వాత చెరువులకు నీళ్లు ఇస్తామంటున్నారు. చెరువులకు నీళ్లు ఇవ్వడం వల్ల చెరువుల కింద ఉన్న భూములు మాత్రమే సాగులోకి వస్తాయి. మరి కాలువ కింద ఉన్న భూముల పరిస్థితి ఏమిటి. రాప్తాడు నియోజకవర్గంలో 76 వేల ఎకరాల భూములు కాలువ కింద సాగు చేసుకునేలా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హక్కు కల్పించారు. ఇందులో ఆత్మకూరు మండలంలోనే దాదాపు 18 వేల ఎకరాలు ఉంది.లైనింగ్ పనులు చేయడం ద్వారా పార్టీలకు అతీతంగా రైతులు నష్టపోతారు. ఇదే విషయాన్ని పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి చెప్పాం. అయినా వినకుండా టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టేందుకు సిద్ధమయ్యారు. రాజకీయానికి సంబంధం లేదు...అందరూ కలిసికట్టుగా రండి. పది రోజుల పాటు కాలువ కింద ఉన్న గ్రామాల్లోని రైతులతో మాట్లాడతాం. అప్పటికీ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుండా మొండిగా ముందుకు పోతేమాత్రం తప్పనిసరిగా అడ్డుకుందాం. జనంలోకి తీసుకెళ్లండి. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయండి. కరపత్రాలు పంచండి. పార్టీలకు అతీతంగా కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకుపోదాం. నేడు మౌనం పాటిస్తే వచ్చే తరాలకు అన్యాయం చేసిన వారవుతాం. ప్రజలారా మేల్కొనండి. కాంట్రాక్టర్లకు ఎవరూ సహకరించొద్దండి. పనులు చేస్తామంటే నేను ముందుండి అడ్డుకుంటా. ముందు నామీద కేసు పెడతారు. ఆ తర్వాతనే రైతుల మీద కేసులు పెడతారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదు. "కాలువ లైనింగ్ జరపకూడదు"లైనింగ్ పనులను వ్యతిరేకిస్తాం", ' పనులను అడ్డుకుంటాం" అంటూ నినాదాలు చేశారు.

# ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అండ

- ◆ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష రూపాయల చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ◆ శభాష్ సింధూరమ్మ అంటూ ప్రశంసించిన పుట్టపర్తి ప్రజలు

**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద దిక్కుగా ఉంటారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని జానకీ కళ్యాణ మండపం వెనుకవైపు ఉన్న ఉప్పు కాజా హుస్సేన్ సతీమణి మహమ్మదాబి అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి ఇంటికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా వెళ్ళారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన నిరుపేదలకు ఆసుపత్రిలో అయినా ఖర్చులను ప్రభుత్వం కొంత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు.



కార్యక్రమంలో జనసేన నాయకుడు అబ్దుల్ హుస్సేన్ పుట్టపర్తి టిడిపి నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు బడి- అగ్రి షో'కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత కురుబ కృష్ణమూర్తి



**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సాగులో సాంకేతికకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత కురుబ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం రాప్తాడులో నిర్వహించిన రైతు బడి-అగ్రి షో కార్యక్రమంలో కురుబ కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన సదస్సులో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. డ్రోన్లు, ట్రాక్టర్లను పరిశీలించారు. అధిక దిగుబడులిచ్చే టమాటా నారును, మామిడి, ఇతర మొక్కలను తిలకించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 22 : నవభూమి** ఈనెల 24వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రీవెన్స్ మీట్‌లో 4 సమస్యలు పరిష్కారం

**మాడుగుల ఫిబ్రవరి 22 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక రెవెన్యూ కార్యాలయం లో గ్రీవెన్స్ మీట్ లో 4 సమస్యలు పరిస్కరించినట్లు తహసిల్దార్ కె.రమాదేవి అన్నారు.సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో వచ్చే దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు.ఈ వారం మొత్తం 8 దరఖాస్తులు రాగా , 4 దరఖాస్తులు పరిష్కరించమని , రెండు దరఖాస్తులను కోర్టుకి రిఫర్ చేశామని , మరో రెండు దరఖాస్తులు పెండింగ్ లో పెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఎంపిడిఓ కె.అప్పారావు , రెవెన్యూ సిబ్బంది , పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రైతు బడి- అగ్రి షో'ను ప్రారంభించిన మంత్రి
- వ్యవసాయంలోకి యువత రావాలి
- రైతు ద్రోహి జగన్ : మంత్రి సవిత ఫైర్









**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** వ్యవసాయంలో సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు సాధించొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సాగులో సాంకేతికకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాప్తాడులో శనివారం నుంచి రెండ్రోజుల పాటు జరిగే రైతు బడి-అగ్రి షో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్, పెనుగొండ టిడిపి నేత కురుబ కృష్ణమూర్తి తో కలసి మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, మారుతున్న కాలనుగుణంగా వ్యవసాయంలోనూ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఒక వైపు మానవ వనరులు కొరత వేధిస్తున్న సమయంలో సాంకేతికను వినియోగించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వ్యవసాయంలో సాంకేతికకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇప్పటికే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగిస్తున్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ, హార్టీకల్చర్ అధికారులు సాంకేతిక వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. రాయలసీమకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లోనూ సాగు, తాగునీరందిచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అసంపూర్తిగా నిలిచిపోయిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు కూడా ఇటీవలే ప్రారంభించామని గుర్తు చేశారు. 80 వేల కోట్లతో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రమంతా సస్యశ్యామలమవుతుందన్నారు.శ్రీరామ్ కు అభినందనలు రైతు బడి-అగ్రి షో కార్యక్రమం పేరుతో వ్యవసాయంలో సాంకేతిక పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ ను మంత్రి సవిత అభినందించారు. యువత వ్యవసాయంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు పరిటాల శ్రీరామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖాధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు సదస్సులో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి సవిత సందర్శించారు. డ్రోన్లు, ట్రాక్టర్లను పరిశీలించారు. అధిక దిగుబడులిచ్చే టమాటా నారును, మామిడి, ఇతర మొక్కలను తిలకించారు.రైతు ద్రోహి జగన్ కార్యక్రమంలో అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, జగన్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనూ, 2019-24 మధ్య కాలంలోనూ వ్యవసాయ అభివృద్ధికి తీసుకున్న చర్యలపై చర్చకు రావాలని జగన్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. రైతు ద్రోహి అని జగన్ తీవ్రంగా విమర్శించారు. జగన్ 5 ఏళ్ల పాలన రైతుతో పాటు సాగు రంగం కూడా కుదేలైందన్నారు. చంద్రబాబు ఉచితంగా జిప్సం, బోరాన్, జింక్ ఇస్తే...జగన్ వాటిని నిలిపేశాడన్నారు. పురుగుల మందులు, కలుపు మందులు, గడ్డి మందులను చంద్రబాబు రైతుకు 50 శాతం సబ్సిడీపై ఇస్తే...జగన్ వాటిని కూడా నిలిపేశాడన్నారు. చంద్రబాబు హయాంలో మైక్రో ఇరిగేషన్ పరికరాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వగా....వాటిని ఇవ్వకుండా జగన్ చేతులు ఎత్తేశాడన్నారు. మిర్చి పంటపైనా జగన్ దొంగ నాటకం ఆడుతున్నాడని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ ఉంటుండగా గుంటూరు మిర్చి యార్డుకు ఎలా వెళతారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్ననాళ్లూ రైతులను, ప్రజలను పట్టించుకోని జగన్...ఇప్పుడు ఆకస్మాత్తుగా సవిత ప్రేమ కురిపిస్తూ దొంగ నాటకమాడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

# గంగానమ్మకు నైవిద్యం సమర్పణ



**దెందులూరు ఫిబ్రవరి 22** పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో డిసెంబర్ 8వ తేదీ నుండి గంగానమ్మ తల్లి అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతరలో భాగంగా శనివారం గంగానమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు చలివిడి, వడపప్పు, పానకం తదితర వాటిని సమర్పిస్తున్నారు. ఈరోజు ఉదయం నుండి అమ్మవార్ల వద్ద ఈ వేడుక అంగరంగ వైభవంగా జరుగుచున్నది. అమ్మవారి వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 23వ తేదీ ఆదివారం రాత్రి గ్రామస్తులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతరను అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఆక్వా రైతులు నష్టం జరగకుండా బాధ్యతగా విద్యుత్ సరఫరా చేస్తాం

## ఆందోళనకారులకు జిల్లా విద్యుత్ అధికారులు హామీ





**ఉప్పలగుప్తం (నవభూమి)** విధ్యుత్ శాఖ అధికారుల నిర్వాహకం కారణంగా విధ్యుత్ తొలగించడంతో పదిహేను లక్షలరూపాయల విలువచేసే చేపలు ఇరువై అయిదు లక్షల ఖరీదు చేసే రొయ్యసీడ్ చనిపోగా ఆక్వా రైతు నిమ్మకాయల చిన్న తో పాటు ఆక్వా రైతులు ఆందోళనకు దిగిన సంగతి విధితమే. ఈ నేపద్యంలో శనివారము ఆక్వారైతులు విధ్యుత్ శాఖ ఎస్ వి ఎస్ రాజబాబు, ఈ ఈ కే రాంబాబు, ఈఈ టెక్నికల్ వై విజయనంద్, డిప్యూటీ ఈ ఈ డి శ్రీనివాస్ , ఉప్పలగుప్తం అధికారులు చర్చలు జరిపారు .ఏ విధ మైన ముందు నోటీసులు జారీ చేయకుండా లబ్ధిదారులు సరఫరా తొలగించరాదని ఆక్వా రైతులు అధికారుల ముందు తెలియజేశారు రాత్రి సమయంలో విద్యుత్ నిలిచిపోయిన లైన్ మెయిన్ లు అందుబాటులోకి రావట్లేదని, విద్యుత్తు వైర్లు వేలాడుతున్న పట్టించుకోవట్లేదని దానివల్ల మా యొక్క చెరువులో ఉన్న మోటార్లు కాలిపోతున్నాయని అధికారులకు తెలియజేశారు అధికారులు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు విద్యుత్ అధికారులకు ఆక్వా రైతులకు మధ్య ఎటువంటి అవాంఛన సంఘటన జరక్కుండా ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ చర్చలు జరిపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, రమేష్ రాజు, కొర్లపాటి పెద్దిరాజు, గుత్తుల శ్రీనివాస్,ఆకుల రామకృష్ణ, మోటూరి సత్యంకాపు, ఈదరపల్లి శీను రాజు, నల్ల వెంకటేశ్వరరావు, బొడ్డు బుజ్జి,ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు

# దెందులూరులో ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ కేంద్రం పరిశీలించిన తహసిల్దార్

**దెందులూరు.ఫిబ్రవరి 22** జిల్లా కలెక్టర్ ఏలూరు వారి ఆదేశముల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి దెందులూరు శ్రీ గారపాటి హైమావతి ఉన్నత పాఠశాల హైస్కూల్ మరియు దెందులూరు ఎంపిపీ పాఠశాల నందు గల ఎన్నికల పోలింగ్ కేంద్రము లను శ్రీయుత తహశీల్దార్ దెందులూరు బత్తుల సుమతి పర్యవేక్షణ చేశారు.





## పేదలపై న్యాయమూర్తుల

# వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**మాడుగుల ఫిబ్రవరి 22 నవభూమి** సబ్సిడీలు,సంక్షేమ పథకాల వల్ల పేదలు వ్యవసాయ కార్మికులు సోమరి పోతులు గా మారుతున్నారని న్యాయ మూర్తులు, కార్పొరేట్లు లాగ వ్యాఖ్యలు చేయడాన్ని వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న డిమాండ్ చేసారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఉచిత పథకాల వల్ల తాత్కాలిక ఉపశమనమే తప్ప పేదరికం పోదని అన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి ఈ వ్యాఖ్యలు రావడం దారుణమైన విషయమన్నారు. రాజ్యాంగ లక్ష్యానికి, నిబద్ధతకు అనుగుణంగా ఈ వ్యాఖ్యలు లేవన్నారు.ప్రభుత్వం అమలు చేస్తుంది ఉచిత పథకాలు కాదని ఉత్పత్తి పథకాలని అన్నారు.ఇవి ఉంటేనే దేశంలో ఉత్పత్తి జరుగుతుందన్నారు.ఆరువేల జీతంలో పేదలు బతుకుతున్నారంటే ఈ పథకాలే కారణమని అన్నారు.ఇవే లేకపోతే వ్యవస్థలో ఎప్పుడో తిరుగుబాటు వచ్చేదని తెలిపారు. అమలులో ఉన్న పథకాలు నిలబెట్టుకోవడం తో పాటు కొత్త పథకాలను సాధించుకునేందు కు ప్రజలు రక్త మాంసాలను పిండితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు.పథకాలు వల్ల సోమరితనం పెరుగు తుందనడాన్ని తప్పుబట్టారు.జీడిపికి అనుగుణంగా ప్రజల కొనుగోలు శక్తి లేదన్నారు. కొనుగోలు శక్తి లేదని ఆర్థిక సర్వేలో శాస్త్ర వ్యక్తులు చెప్పారన్నారు.దీంతో ఉత్పత్తి సంక్షోభం లో పడుతుందన్నారు.శ్రమజీవులను అవమానించే వారికి కుర్చీలో కూర్చునే కనీస అర్హత లేదన్నారు. సోమరిపోతులంటే కార్పొరేట్లేనన్నారు.శ్రమ జీవులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా పేదలు ఎదుర్కోవాలని కోరారు.సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు వ్యవసాయ కార్మికులను పరాన్న భక్తులుగా పేర్కొనడాన్ని తప్పుబట్టారు. ప్రాజెక్టు లకు రాళ్లెత్తిందెవరు , వ్యవసాయ పనులు చేస్తుందెవరని ప్రశ్నించారు.స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ళ లో ఇటువంటి వ్యాఖ్యలు చర్చకు రావడం సరైనవి కావని తెలిపారు. న్యాయమూర్తులు వెంటనే వెనక్కి తీసుకోవాలి కోరారు.న్యాయ మూర్తులు పేదరిక నిర్మాణ కోసం పాలకుల పై వత్తిడి చేస్తే ఇటువంటి సమస్యలు వచ్చేవి కాదని తెలిపారు.రిలయన్స్ కమ్యూనికేషన్సు రూ.46,796 కోట్లు రుణం ఇస్తే తిరిగి చెల్లించింది రూ.456 కోట్లు మాత్రమేనన్నారు.మిగిలిన మొత్తం ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు.పేదలకు వ్యతిరేకం గా ఎవరు మాట్లాడిన ప్రజాసంఘాలు ఖండించాలని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని పూర్తిగా చదివి ఆకళింపజేసుకున్న పరిస్థితి న్యాయ మూర్తులకు,నాయకులకు ఉండటం లేదన్నారు.రాజ్యాంగాన్ని కాపాడాల్సిన న్యాయ మూర్తు లే ఈ విధంగా మాట్లాడితే రాజ్యాంగాని కి రక్షణ ఎక్కడుంటుందని ప్రశ్నించారు. కార్మికుల హక్కులను కాలరాస్తు , కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు.పేదలకు ఉపాధి కల్పించే అంశం ఈ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం కావాలని కోరారు.ఈ సందర్భంగా సంక్షేమ పథకాల విషయంలో న్యాయ మూర్తులు వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే మౌలానా అబుల్ కలామ్

# విగ్రహం ఏర్పాటు

- అబుల్ కలామ్ వర్ధంతి కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి మైనార్టీలు
- అర్బన్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలామ్ వర్ధంతి
- మైనార్టీల పథకాలను రద్దు చేసిన ద్రోహి జగన్ రెడ్డి.. మైనార్టీ నాయకులు
- వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకమని చంద్రబాబు ఇప్పటికే ప్రకటన

**అనంతపురం ఫిబ్రవరి 22 నవభూమి** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేశారని.. టీడీపి మైనార్టీ విభాగం నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ కార్యాలయంలో అబ్దుల్ కలామ్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ విభాగం నాయకులతో పాటు ఇతర విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం స్వతంత్ర ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామ స్థాయి వరకు విద్యా వ్యవస్థను తీసుకెళ్లారన్నారు. మైనార్టీలకు ఆరాధ్యుడిగా అబుల్ కలాం ఉన్నారన్నారు. గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా అనంతపురం నగరంలో కలాం విగ్రహాన్ని తొలగించారని అసలు ఆ విగ్రహం ఎక్కడ పెట్టారో కూడా చెప్పలేదన్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి రావడంతో ఆయన చొరవతో విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మైనార్టీల పక్షపాతిగా ఉన్నారని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం మైనార్టీల పథకాల్ని రద్దు చేశారని విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లుకు మేము వ్యతిరేకమని చంద్రబాబు గతంలోని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారమ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు తాజుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, నాయకులు ముస్తాక్, నెట్టెం బాలకృష్ణ, డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఖలందర్, రామలింగం, వడ్డే వెంకటేష్, సింగమనేని రామాంజనేయులు, దగ్గుపాటి రాజా, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగం సంక్షేమమే లక్ష్యంగా

# చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

- మార్కెట్‌ను బట్టి రైతులకు గిట్టుబాటు ధర
- 24 గంటల్లోపే ధాన్యం నగదు చెల్లింపులు
- నూటికి నూరుశాతం రైతుల పక్షాన నిలబడతాం
- రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఆత్మకూరు ఫిబ్రవరి 22 నవభూమి :**రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఉదయం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయల రైతుల సొమ్ముని స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా, 1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతుల పక్షాల పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పిడిఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు. జిల్లాలో 30లక్షల గోతాలు అందిస్తాం తేమ శాతం నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాగం అందుబాటులో ఉంటుంది అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం :రైతుల ముఖాముఖీలో మంత్రి నాదెండ్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను అందిస్తామవి రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పినవిధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో వుండడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు అందుబాటులో తీసుకొస్తామన్నారు. ప్రతి మండలానికి కూడా ఒక డ్రయర్ అందించేందుకు, ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ భూముల్లో సిమెంట్ కల్లాలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. 50% సబ్సిడీతో టార్పాలిన్ పట్టలను రైతులు అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు జరిగేలా కౌలు రైతు చట్టంలో మార్పులు చేస్తూ రైతు భరోసా వచ్చేలా నూతన చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి చెప్పారు. పట్టుదల, నిజాయితీ గల నేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి : నాదెండ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004వ సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా వున్నప్పటి నుంచే ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, గారితో మంచి అనుబంధం వుందని, తనను సొంత కుటుంబసభ్యుడిగా చూసుకుంటూ రాజకీయంగా తనను ఆనం కుటుంబం ముందుండి నడిపించిందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆత్మకూరు అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదలతో, నిజాయితీతో పనిచేస్తున్నారని, వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చెప్పారు. కుటుంబ నేపథ్యం వున్నప్పటికీ అంకితభావంతో పనిచేయడంతోనే ఇవన్నీ సాధ్యమని నాదెండ్ల అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల బాధలు వర్ణణాతీతం తాము పూర్తిచేసిన ప్రాజెక్టులకు పేర్లు పెట్టుకుని ప్రారంభించుకున్నారు సంగంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాన్ని రాజకీయ కేంద్రంగా వాడుకున్నారు రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్య మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు. 1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని, ఇప్పుడు తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వుండడం, మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పడిన బాధలు వర్ణణాతీతంగా మంత్రి చెప్పారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైసుమిల్లుల వద్ద నాలుగైదు రోజులపాటు తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులుచేయలేదన్నారు. సంగం రోడ్డు కం బ్యారేజ్‌ని నిర్మించేందుకు తాను ఆర్థికమంత్రిగా 130కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి వుందన్నారు. సీఎం గారితో కూడా ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని, అన్నదాతలకు అన్నివిధాల తమ ప్రభుత్వం హయాంలో మంచి జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం తమకు వుందన్నారు. ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాన్ని డెల్టాగా మార్చి పుష్కలంగా పంటలు పండేలా సమృద్ధిగా నేడు సాగునీరు రైతులకు అందేలా చేశామన్నారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. రైతుల ప్రయోజనాలే ఎన్‌డిఎ ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ వేమిరెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు. ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్‌లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 78 సహకార సంఘాలు వున్నాయని, వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేందుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, సంగం పిఎసిఎస్ చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లానాయక్, సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.







## కోవూరు నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా షేక్‌రఫీ



**కోవూరు,ఫిబ్రవరి 22, (నవభూమి)::** కోవూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా షేక్ రఫీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా తనకు మూడోసారి అవకాశం కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి,రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూజల పేరిట మోసగించిన్న వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎస్ఐ

### 24 గంటల్లో మోసగించిన వారిని పట్టుకున్న పోలీసులు

### ఎస్.ఐ.సంపత్ కుమార్కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**పుల్లలచెరువు** మండలంలోని సిద్ధన్నపాలెం గ్రామానికి చెందిన సోమేపల్లి హేమలత మరియు అదే గ్రామానికి చెందిన మమ్ము ముక్కంటి అను వారి వద్దకు ఇద్దరు కషాయం వస్త్రాలు ధరించిన వ్యక్తులు వారికి జాతకాలు చెబుతాము మరియు వారి ఇంట్లో ఉన్న చీడపీడలను తొలగిస్తామని, సంతానం కలుగాని వారికి సంతానం కలిగేలా పూజలు చేస్తామని మాయమాటలు చెప్పి నమ్మించి మోసపూరితముగా వారిద్దరి వద్ద %=o%.65,300/- నగదు తీసుకుని వెళ్లిపోగా, తేదీ 18.02.2025న సోమేపల్లి హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ . యల్.సంపత్ కుమార్ కేసు నమోదు చేసి, 24 గంటలలోనే సదరు మోసాగాళ్లను ఇద్దర్ని పట్టుకొని వారివద్ద నుండి %=o%.60,000/- నగదు ను స్వాధీన పరచుకొని, బాధితులకు అప్పగించడమైనది.

## బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అనుబంధ విభాగాల సభ్యులు వీరే

**బాపట్ల - నవభూమి:** బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ పరిధిలో 26 మందిని వివిధ విభాగాలకు కేటాయించారు. యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఆట్ల మోహిని ప్రసాద్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా వేల్పుల మీరాభి, రైతు విభాగం అధ్యక్షులుగా ఆట్ల నాగేశ్వరరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా పీతా వేణుగోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బడుగు ప్రకాష్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పాకాల రాజేష్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ జాకీర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పెరికల రూత్‌జ్యెసిల్‌బాబు, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా చింతల రాజశేఖర్, పంచాయతీరాజ్ అధ్యక్షులుగా పిన్నిబోయిన ప్రసాద్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా షేక్ సయ్యద్‌పీర్, ఆర్టిఐ వింగ్ అధ్యక్షులుగా జోగి రాజాబాబు, వాలంటీర్స్ అధ్యక్షులుగా పాలపర్తి గోపికృష్ణ, గ్రీవెన్స్ అధ్యక్షులుగా నర్రా వెంకటరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నాగవరపు కృష్ణమూర్తి, వైయస్సార్ టియుసి అధ్యక్షులుగా అక్కల శ్రీనివాసరెడ్డి, అంగన్వాడీ వింగ్ అధ్యక్షులుగా కే సుగుణమ్మ, లీగల్ సెల్ అధ్యక్షులుగా బిల్లా స్టాలీవిమల్‌కుమార్, కల్చరల్ వింగ్ అధ్యక్షులుగా షేక్ మస్తాన్‌వలి, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఆడే రవికుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులుగా దారా సునీల్‌బాబు, దివ్యాంగుల విభాగం అధ్యక్షురాలుగా మౌనిక, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా మచ్చా సురేష్ రెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ రెడ్డి, ఇంటలెక్చువల్ ఫారమ్ అధ్యక్షులుగా నిబ్బనపూడి ప్రకాష్, బూత్ కమిటీ అధ్యక్షులుగా దొంతిరెడ్డి కోటిరెడ్డిలను నియమించారు. ఆయా విభాగాల అధ్యక్షులుగా కేటాయించిన వారు నిబద్ధత రానున్న కాలంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని వైసిపి బాపట్ల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు. నూతనంగా నియమకమైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించకపోతే కేసులు నమోదుచేస్తాం
- రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎంపీ వేమిరెడ్డి










**సంగం,ఫిబ్రవరి 22,(నవభూమి)::** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.శనివారం ఉదయం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు.ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు.ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయల రైతుల సొమ్ముని స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా,1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని,రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని,అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ నిర్వహించారు.పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు.రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు.1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని,ఇప్పుడు తాను మంత్రిగా,ఎమ్మెల్యేగా వుండడం,మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్ముకోవాలంటే మిల్లుల వద్ద తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు.ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులుచేయలేదన్నారు. సంగం రోడ్డు కం బ్యారేజ్‌ని నిర్మించేందుకు తాను ఆర్థికమంత్రిగా 130కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి వుందన్నారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు.ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్‌లను నిర్మిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 78 సహకార సంఘాలు వున్నాయని,వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేందుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, గిట్టుబాటు ధర దక్కుతుందని వివరించారు. రైతులు ఎక్కడా మోసోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటోందని వివరించారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఎన్‌డీఏ భాగస్వామ్యంలో ఉండడం వల్ల రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు వస్తున్నట్లు వివరించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప,ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు,సంగం పిఎసిఎస్ చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం,సిఇవో దస్తగిరి అహ్మద్,తహశీల్దార్ సోమ్లానాయక్,సర్పంచ్ రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు చేయాలంటే.. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దగ్గరే నేర్చుకోవాలి





**నెల్లూరు,ఫిబ్రవరి 22, (నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం గ్రామంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం మొదటి ఘట్టం ముగింపు సభలో ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోట్టే పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి,అచ్యుత శంకర్ రెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలను సత్కరించి.. ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి దాదాపు 40 రోజుల నుంచి చాలా కష్టపడుతున్నాడని,70 వేల మందిని కలిశారన్నారు.నెల్లూరు రూరల్ ప్రజల ఆశీస్సులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఇంతమందిని కలవడం,ఓపిగ్గా వాళ్ళ సమస్యలను వినడం,వీళ్ళిద్దరి అన్నదమ్ములకే సాధ్యమన్నారు.నిత్యం ప్రజల్లోనే, ప్రజలతోనే మీలో ఒకడిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ మీతోనే ఉంటాడని,నెల్లూరు రూరల్ ప్రజలకు ఏ సమస్య వచ్చినా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి దగ్గరకు వస్తే ఆ సమస్య పరిష్కారం అవుతుందని ప్రజల నమ్మకమన్నారు.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అంటే హుందాగా ఉండాలని, గౌరవంగా ఉండాలని,నిరంతరం జనం కోసం పని చేయాలని,సొంత డబ్బులతో పదిమందికి మేలు చేయాలని అనేక మంచి కార్యక్రమాలు చేస్తూ.. ఈ జిల్లాలో ఎప్పటికీ శాశ్వత పార్లమెంటు సభ్యుడిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.నెల్లూరు రూరల్ లో రాజకీయ కక్షసాధింపు చర్యలు ఉండవు. ఎన్నికల్లో నాకు వ్యతిరేకంగా పనిచేసినవాళ్లను సైతం ఆహ్వానిస్తున్నా... అందరం కలసి పనిచేస్తామని ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా నెల్లూరు రూరల్ ప్రజలు మాకు జన్మనిచ్చారు. నెల్లూరు రూరల్ ప్రజలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు,కార్పొరేటర్లు,



## ప్లాస్టిక్ వద్దనండి...
# పర్యావరణాన్ని కాపాడండి

**బాపట్ల - నవభూమి:** బాపట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్దనండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో ప్లాస్టిక్ రైత సమాజ స్థాపన కోసం ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ర్యాలీని బాపట్ల పట్టణంలోని సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను ఉపయోగించవద్దని పిలుపునిచ్చారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్‌బోస్ మాట్లాడుతూ మనం పారేసిన ప్లాస్టిక్ నుండి సూర్య రశ్మి మూలన ఇతర రసాయనిక ప్రక్రియల మూలంగా బిస్ఫెనాల్స్, థాలేట్స్ వంటి రసాయనాలు బయటికి వచ్చి మనుషులు జంతువుల శరీరాల్లో చేరి హార్మోన్ల సమతుల్యత ని దెబ్బ కొట్టి పిల్లలు పుట్టక పోవటం ఊబకాయం, మెటబాలిక్ జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్లకు కారణమవుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్స్ క్రమేణా విచ్ఛిత్తి చెంది కంటికి కనపడని సైజ్‌లో అంటే మైక్రోప్లాస్టిక్స్‌గా రక్తంలోకి ప్రవేశించి రకరకాల జబ్బులకు కారణమవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ ను వినియోగించుకోకుండా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మనం చెత్తతో మూట కట్టి పారవేసిన ప్లాస్టిక్ సంచులను




ఆహారమనుకొని తిని ఆవులు గేదెలు వంటి మూగ జీవిలు వాటి ప్రేగులకు అడ్డుపడటం మూలాన జబ్బులబారిన పడి చచ్చిపోతున్నాయన్నారు. మురుగు కాలువలు నిండి పోయి నీటి ప్రవాహాన్ని తగ్గించి దోమలు ఈగలు మరియు దుర్గంధం వ్యాప్తికి చెంది కాలువల నుంచి సముద్రంలోకి ప్రవేశించి సముద్ర జీవుల్ని నాశనం చేస్తున్నాయన్నారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మానవతా జాయింట్ సెక్రెటరీ కోలా పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవగాహనతో ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా వాటర్ గ్లాస్‌లను టీ కప్పులను భోజనాలు చేసే విస్తర్ల సైతం విస్మరించి గుడ్డ సంచులను కాగితపు గ్లాసులను కప్పులను ఉపయోగించుకోవాలని విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ర్యాలీ ప్రధాన వీధుల నుంచి ఆంజనేయ స్వామి గుడి స్టేట్ బ్యాంకు రోడ్డు గడియార స్తంభం జిబిసి రోడ్డు మీదగా ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ఎం ప్రసన్నాంజనేయులు, సభ్యులు గురజాల శ్రీనివాసరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ జి శాంతారామ్, హరిప్రసాద్, రఘురాం బి. అనంత కుమారి, మహిళా సమాఖ్య సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి, మంజులత, కన్యాకుమారి, ట్రెజరర్ కేశవులు, వాసుదేవరావు, సూరిబాబు, జి వెంకటేశ్వర్లు బి. వంశీ దీపక్, ఏ .రవికుమార్ కే రవీంద్ర, అగ్రికల్చర్ కాలేజీ, సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల, ఏవివి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, ఫుడ్స్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెరుగుదలకు
# ఇంకుడు గుంతలు నిర్మించాలి

**బాపట్ల - నవభూమి :** భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు , అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు

### కలెక్టర్ జె వెంకట మురళి

సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి. ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఆలపాటి రాజాను గెలిపించండి



బాపట్ల - నవభూమి: నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు పిలుపు మేరకు శనివారం 24 వార్డులోని గ్రాడ్యుయేట్ ఓటర్లు ను కలవడం జరిగింది. ప్రతి ఒక్కరు తప్పకుండా గుంటూరు, కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ని అఖండ మెజరిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో 24 వార్డు మాజీ కౌన్సిలర్ కుట్టు బోయిన రమేష్ జనసేన పార్టీ పట్టణ నాయకులు కామిశెట్టి సాయిబాబు ,బూత్ ఇన్చార్జి అనిల్ , కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి పది వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల ఫిబ్రవరి 22 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారి ఆలయ అభివృద్ధికి శనివారం పది వేల రూపాయలను విరాళంగా అందజేశారు .గ్రామానికి చెందిన జల్లి సూర్య నారాయణ వరలక్ష్మి దంపతులు అమ్మవారి ఆలయ అభివృద్ధికి పది వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు అందజేశారు. ఈ సందర్భంగా వారిని కమిటీ చైర్మన్ సంజీవరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పల నాయుడు , ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , పడాల శ్రీనివాసరావు , మజ్జి మహేష్ , అనపరెడ్డి శ్రీనివాసరావు , కలిమి గోపాల్ , అప్పాన నాయుడు , పొతిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో సంపద సృష్టించండి,గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దండి

**మాడుగుల ఫిబ్రవరి 22 నవభూమి** : మండలం లోని కేజే పురం గ్రామం లో సంపద తయారీ కేంద్రం వద్ద శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కేవీ నాయుడు మాట్లాడుతూ చెత్తతో సంపద సృష్టించండి , గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దండి అని సూచించారు. చెత్త ద్వారా సంపద సృష్టించి , గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే పలు సర్వేలు , ఎం ఎస్ ఎం , ఈ జి ఎస్పీ తదితర అక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టమోటా(లా)స్!

**రాజమహేంద్రవరం నవభూమి :** టమోటా ధరలు పతనమవుతున్నాయి. రోజు రోజుకూ ధరల్లో తగ్గుదల నమోదవుతోంది. రైతుబజార్లలో నిన్నమొన్నటి వరకూ కిలో రూ.10లకే విక్రయించారు. రైతుకు గిట్టుబాటు కావడంలేదనే కారణంతో రూ.2లు పెంచి కిలో రూ.12 చొప్పున ధర పెట్టారు. మరోపక్క బహిరంగ మార్కెట్లలోనూ కిలో రూ.15 నుంచి రూ.20ల ధర ఉంది. సైకిళ్లు, రోడ్లపై తోపుడు బండ్లపై కూరగాయలు విక్రయించే కొందరు చిల్లర వ్యాపారులు కిలో రూ.15లకే అమ్ముతున్నారు. ఈ ఏడాది లోకల్‌గా కడియం, సీతానగరం తదితర మండలాలకు చెందిన రైతు బజార్ల రైతులు పెద్దఎత్తున టమోటా సాగు చేపట్టడంతో పంట రైతుబజార్లకు భారీగా వచ్చి చేరుతోంది. మరోపక్క రావులపాలెం సమీపంలోని మడికి పరిసర ప్రాంతాల్లోనూ టమోటా సాగు పెరగడం, దిగుబడి బాగుండడంతో జిల్లావ్యాప్తంగా అన్ని హెూల్‌సేల్ మార్కెట్లకు టన్నుల కొద్దీ టమోటాలు వచ్చిపడుతున్నాయి. ఈ ఏడాది వాతావరణం పూర్తిగా అనుకూలించడం, చీడపీడల బెడద చాలా తక్కువగా ఉండడంతో దిగుబడులు గణనీయంగా పెరిగాయి. టమోటా కూడా మంచి రంగు, సైజు, నాణ్యతతో మదనపల్లి, బెంగళూరు రకాలను తలదన్నేలా క్వాలిటీతో ఉండడంతో వినియోగదారులు సంతృప్తితో కొనుగోళ్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన హెూల్‌సేల్ టమోటా వ్యాపారులు చిత్తూరు జిల్లా మదనపల్లి, అనంతపురం వంటి ప్రాంతాల నుంచి చాలా వరకూ దిగుమతులను మానుకున్నారు. ఇతర ప్రాంతాల కంటే ఇక్కడే రేటు తక్కువగా ఉండడంతో హెూల్‌సేల్ వ్యాపారులు లోకల్ టమోటాలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. రైతుల కోసం కమిటీలు రైతులు గగ్గోలు పెడుతుండడంతో జిల్లా అధికారులు కూరగాయలను సాగు చేసే రైతును ఆదుకునేందుకు చర్యలు ప్రారంభించారు. రైతుబజార్లకు చెందిన రైతులతో పాటు కూరగాయలు సాగు చేసే ఇతర ప్రాంతాల రైతులకు కూడా గిట్టుబాటు ధర లభించేలా జిల్లా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్లతో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రైతుకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేస్తుంది. రైతులు పండించిన కూరగాయల దిగుబడి ఎక్కువగా ఉండి, ధరలు పడిపోయిన సమయంలో జిల్లాలోని అన్ని రైతుబజార్లకు వాటిని తీసుకొచ్చి విక్రయిస్తారు. దీనివల్ల రైతు నష్టపోకుండా కనీసగిట్టుబాటు ధర లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. 10 కిలోలు



రూ.40లే ఈ ఏడాది టమోటా సాగు రైతులకు కలిసి రాలేదు..ఆరంభం నుంచి ధర తగ్గు తూనే ఉంది. గతేడాది కేజీ టమోటా రూ.230లు ధర పలకడంతో రైతులు బం గారు పంటగా భావించారు. ఈ నేపథ్యంలో రైతులు టమాటా సాగుపై దృష్టి సారిం చా రు. దిగుబడులు పెరగడంతో ధర పడిపో యింది. హెూల్‌సేల్ మార్కెట్‌లో 10 కిలోల టమాటా ధర రూ.40లు మాత్రమే పలు కుతుంది. అంటే కేజీ రూ.4లు అన్నమాట. దీంతో రైతులు కోతకు ఆలోచిస్తున్నారు. ఎందుకంటే కోత ఖర్చులు రావడం లేదు. కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లికి చెం దిన రైతు మాచవరపు ఆదినారాయణ అయితే అర ఎకరం పొలంలోని టమోటా పంటను దున్నేశాడు. జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. దిగుబడులున్నా.. ధర లేదు? రైతు బజార్లలో కిలో రూ.10-రూ.12 పెడుతున్నారు. కనీసం రూ.15లు పెట్టినా ఫర్వాలేదు. రూ.20లు అమ్మితే కొంత లాభం వస్తుంది. ఈ ఏడాది దిగుబడులు బాగున్నాయి. ధర కూడా అదే స్థాయిలో ఉంటే బాగుండేది. ఎకరం సాగు కు రూ.40 వేలు ఖర్చు పెట్టా. ప్రస్తుతం పంట పండినా లాభం మాత్రం లేదు. కవల శ్రీనివాసరావు, రైతు, రాజంపేట, సీతానగరం మండలం రైతుల కోసమే కమిటీలు ధర తక్కువగా ఉంటే రైతు తాము పండించిన కూరగాయలను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక ఆందోళనకు గురవుతాడు. ఈ పరిస్థితిని నివారించేందుకు కలెక్టర్ ఆదేశాలమేరకు కమిటీ ఏర్పాటు చేశాం. రైతు బజార్లలో పంటను విక్రయించుకోవడం వల్ల రైతు నష్టపోకుండా ఉంటాడు.

# అమ్మభాషను కాపాడుకుందాం

**పొదిలి, నవభూమి :** మన మాతృభాషను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధానోపాధ్యాయులు వెన్నెల మల్లికార్జునరావు శు క్రవారం అన్నారు. మండలంలోని పార్వతీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృభాషను కాపాడుకుంటునే ఆంగ్లభాషను గౌరవిద్దామని చెప్పారు. 100 మంది తెలుగు కవుల చిత్రాలు, వారిరచనలు ప్రదర్శించారు. తెలుగు కౌవుల చిత్రప్రదర్శన అందరిని ఆకట్టుకొంది. ఈ సంద్భంగా విద్యార్థులకు తెలుగు పద్యాలు, కంఠస్థ పోటీలు, తెలుగుభాష ప్రాధాన్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతు లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాషిణి, సునిత, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, సుజాత, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు. స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలో అంతర్జాతీయ మాతృభాష దినో త్సవాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. ధారణ శక్తిని పెంపొందించే ప్రక్రియలు తెలుగుభాష గొప్పతనం అన్నారు. మాతృభాషతో విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు భాషసౌరభం విభాగంలో ఉపాన్యా సాలు, లఘు నాటికలు, నిజజీవితంలో మాతృభాష వినియోగం విభాగంలో కథలు, పాటలు, పద్యాలు అంశాలపై ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు వీరారెడ్డి, ఉమాదేవి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సమీవుల్లా, సునీత పాల్గొన్నారు. మరువలేనిది మరువకూడనిది మాతృభాష మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మాతృభాష దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో లు ఆంజనేయులు, మల్లునాయక్, హెచ్‌ఎం, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కేఎస్‌వీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాతృబాష దినోత్స వేడుకలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బహుమతులు పంపిణీ చేశారు.

